విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శనివారం 4, జనవరి -2025 4 పేజీలు

వార్డెన్ రారు..... హాస్టల్ తెరవరు.?

విశాలాంధ్ర - ఉలవపాడు :చాకిచెర్ల బీసీ హాస్టల్ లో పనిచేస్తున్న సిబ్బంది మరియు వార్డెన్ల పనితీరు పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.సమయానికి రారు విద్యార్థుల భాగోగులు పట్టించుకోరు ఏదో మొక్కుబడిగా షికారుగా వచ్చి కొంచెం సేపు పిల్లలతో ముచ్చటించి వెళ్ళిపోతారు ఎవరైనా వచ్చి సిబ్బందిని మీ వార్డెన్ గారు ఎక్కడ అని అడిగితే వార్డెన్ లేదు గీర్డెన్లేదు నేనే ఇక్కడ మొత్తం ఏదైనా ఉంటే నాకు చెప్పండి పిల్లలు ఉండరు వార్డెన్ రాదు నేను ఇక్కడ ఉండను మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి అంటూ సమాధానం చెప్పటం అక్కడ సిబ్బందికి పరిపాటి ఇలాంటి అధికారులని గాడిలో పెట్టే పై అధికారులు సైతం వీరిచ్చే తృణమో పనమోజేబులో వేసుకొని వీరు విధులకు రాకపోయినా అక్కడ సిబ్బంది పని చేయకపోయినా ఇష్టానుసారం పిల్లల హాజరు తగ్గించి వేసిన వీరుని అడిగే వారే లేరని ఇస్తాను సారంప్రవర్తిస్తున్నారు ఈ విషయమై ఉన్నతాధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు వాపోతున్నారు.



వన్‌మాన్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు ఘన స్వాగతం

విశాలాంధ్ర-నెల్లూరు : షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ వన్ మాన్ కమిషన్ చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నెల్లూరు చేరుకున్నారు. శుక్రవారం సాయంత్రం నెల్లూరు ఆర్ అండ్ బి అతిథి గృహానికి విచ్చేసిన రాజీవ్ రంజన్ మిశ్రాకు సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి, ఆర్డీవో అనూష, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నిర్మలాదేవి పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణకు సంబంధించి కమిషన్ చైర్మన్ శనివారం ఉదయం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో అధికారులతో సమావేశమవుతారు. అనంతరం ఎస్సీ పౌరులు, సంఘాల నుంచి కమిషన్ చైర్మన్ విజ్ఞప్తులు స్వీకరిస్తారు. కమిషన్ చైర్మన్‌కు స్వాగతం పలికిన వారిలో ఎఎస్పీ శ్రీనివాసరెడ్డి, నెల్లూరు రూరల్ తాసిల్దార్ లాజరస్ తదితరులు ఉన్నారు. కమిషన్ చైర్మన్ ను మర్యాదపూర్వకను కలిసిన ఎస్పీ కృష్ణకాంత్.షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ వన్ మాన్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాను ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఎస్పీ కృష్ణ కాంత్ మర్యాదపూర్వకంగా కలిశారు.

సంఘాన్ని బలోపేతం చేసుకొని మహిళల సమస్యలపై పోరాటంచేద్దాం :రాష్ట్రప్రధానకార్యదర్శి దుర్గ భవాని

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:మహిళల సమస్యలపై పోరాట చేసేది ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య అని అటువంటి మహిళా సమాఖ్యను మరింత బలోపేతం చేసుకుని జిల్లాలో అన్ని నియోజకవర్గాలలో గ్రామ,మండల, నియోజకవర్గంలో స్థాయిలలో మహాసభలు జరుపుకొని జిల్లా మహాసభలునిర్వహించుకునేందుకు సంసిద్ధం కావాలని ఆమె పిలుపునిచ్చారు. శుక్రవారం నెల్లూరులోసిపిఐకార్యాలయంలో కె వినోదమ్మ అధ్యక్షతన జరిగిన నెల్లూరు జిల్లా మహిళా సమాఖ్య నిర్మాణ సభలో ఆమె ముఖ్యఅతిథిగాపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యమాలకు పుట్టినిల్లు అయిన నెల్లూరు జిల్లాలో నాడుప్రారంభమైనసారాఉద్యమం రాష్ట్రవ్యాప్తంగా విస్తరించిందని అదే స్ఫూర్తితో తిరిగి జిల్లాలో మహిళల సమస్యల పట్ల మహిళా సంఘం తన ఉద్యమాన్ని తిరిగి ఉధృతం చేయాల్సిన సమయం ఆసన్నమైనదని కనుకజిల్లాలోగ్రామస్థాయిలలోసభ్యత్వాన్ని పూర్తిచేసుకుని కమిటీలు ఏర్పాటుచేసుకోవాలనిఅన్నారు.85సంవత్సరాల చరిత్ర గల భారతజాతీయ మహిళాసమాఖ్య మహిళల పోరాటానికి ముందుంటుందని కేంద్ర రాష్ట్రపాలకులు కొలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేనిపోరాటం చేస్తోందన్నారు. ఈరోజు విద్యుత్ బిల్లులు చూస్తుంటే షాక్ కొట్టే విధంగా ఉన్నాయని దీనిపై కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలని అలాగే ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలుఏవి అమ్ములు చేయలేదని ముఖ్యంగా మద్యం విషయంలో గత ప్రభుత్వం కంటే కూటమి ప్రభుత్వంలో బెల్టు షాపులు విచ్చలవిడిగావెలిశాఅనిఆమె ఆరోపించారు మహిళలకు ఆస్తి హక్కు కల్పించినటువంటి అంబేద్కర్ లాంటి మహోన్నత వ్యక్తిని అంబేద్కర్ను పార్లమెంటులో అమిత్ షా మాట్లాడిన తీరుపై ఆమె తీవ్రంగా మండిపడ్డారు ఒక భారత దేశ రాజ్యాంగాన్ని సృష్టించిన మహోన్నత వ్యక్తిని కించపరిచే విధంగా మాట్లాడినటువంటి బిజెపి నాయకుడు మంత్రి అమిత్ షా వెంటనేతనపదవికి రాజీనామా చేయాలనిఈసందర్భంగాఆమె డిమాండ్ చేశారు. మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సనాతన ధర్మం అని ప్రచారం చేస్తుంటారంటే అంటే సనాతనధర్మంఅంటేమహిళలు ఇప్పుడు ఉన్నటువంటి స్వేచ్ఛ స్వతంత్రాలను వదిలి వంట ఇంటికి పరిమితం అయ్యేలా చేయటమేనా సనాతన ధర్మం అని ఆమె అన్నారు. సనాతన ధర్మం పేరుతో ప్రస్తుతం ఉన్న మహిళలహక్కులను,పోరాటాల ద్వారాసాధించినహక్కులను లేకుండా చేయటమే పాలు నీటి పాలకుల లక్ష్యంగా

ఉన్నదని దీనిపైమహిళాసంఘంఆధ్వర్యంలోఅన్ని వర్గాల మహిళలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమ చేపట్టవలసిన బాధ్యత మన పైన ఉన్నదని ఆమె అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూనేడు మహిళల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న విధానాలవల్ల మహిళలకు రక్షణ లేకుండా పోయిందని దానిపైనపోరాటం చేయవలసినబాధ్యతమహిళలపైఉన్నదని కనుక మహిళా సంఘంఆధ్వర్యంలోచేసేపోరాటాలకుకమ్యూనిస్టు పార్టీ తన పూర్తి అండదండలు అంది స్తుందన్నారు.తొలుత ఇటీవల మృతి చెందిన భారత మాజీ ప్రధాని మన్మోహన్సింగ్కు నివాళులర్పిస్తూరెండు నిమిషములు మౌనం పాటించడం జరిగింది.ఈ సమావేశంలో నెల్లూరు నగర మహిళా సంఘం నాయకురాలు వనజ, తోపాటుసర్వేపల్లి,ఆత్మకూరు, కావలి, నెల్లూరు నగరం తదితర ప్రాంతాలనుండి మహిళలుపాల్గొనినెల్లూరుజిల్లామహిళాసమాఖ్య కన్వీనర్గా వినోదమ్మ, కో కన్వీనర్‌గా శిరీష సభ్యులుగా సోఫియా, మస్తానమ్మ, ఉమా, రమా, పద్మతో కమిటీ ఏర్పడిందని ఈకమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని ఎనిమిది నియోజక వర్గాలలో 38 మండలాలలో మహాసభలు పూర్తిచేసుకుని జిల్లా మహాసభ నిర్వహించాలని ఈ సమావేశం తీర్మానించింది.

స్మశానాలను అభివృద్ధి చేయనున్న కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర-ముత్తుకూరు :స్మశానాలను అభివృద్ధి చేయడంలో గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని, అందువల్ల అనేక గ్రామాలలో స్మశానాలను కూడా లేవని కూటమి ప్రభుత్వం స్మశానాలను అభివృద్ధి చేస్తుందని జనసేన సర్వేపల్లి సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. శుక్రవారంలిసర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు వెంకటాచలం మండలం లోని జంగాలపల్లి పంచాయతీ స్మశానాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లు వైసిపి పాలనలో రాష్ట్రంలోనే కాదు సర్వేపల్లి నియోజకవర్గంలో కూడా కనీసం స్మశానాల అభివృద్ధి గాని గ్రావెల్ తోలిచడం గాని , బోర్లు వేయించడం కానీ, కనీస వసతులు కల్పించినటువంటి పరిస్థితులు లేవన్నారు. ఐదేళ్ల పాటు సర్వేపల్లి నియోజకవర్గం లోని ఐదు మండలాల్లో వైసిపి మండల నాయకులు స్థానిక నాయకులు ప్రభుత్వ భూముల అక్రమణ కోట్ల రూపాయలు విలువచేసే గ్రావెల్ దోచుకోవడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఏమి కూడా అభివృద్ధి చేసినటువంటి పరిస్థితి లేదని తెలిపారు. నేడు కూటమి ప్రభుత్వంలో 117 పంచాయతీల్లో స్మశానాల అభివృద్ధి కావచ్చు ,పేదలకు రేషన్ కార్డులు, కావచ్చు, గ్రామ పంచాయతీల అభివృద్ధి కావచ్చు అనే అభివృద్ధి కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందనిఅనేటువంటి విషయాన్ని మా అధినేత పంచాయతీరాజ్ శాఖ మంత్రి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు నీరూపిస్తున్నారంటే ఇంత కంటే రాష్ట్ర ప్రజలకు ఇంకా ఏం కావాలని తెలిపారు.సోమిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ప్రతి ఒక్కటీ పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తా మనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పినిశెట్టి మల్లికార్జున్, చల్ల చెంగయ్య, మణి, శ్రీను, గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే సైన్సు పట్ల ఆసక్తి పెంచుకోవాలి : జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: విద్యార్థి దశ నుంచే సైన్స్ పట్ల విద్యార్థులు ఆసక్తి పెంపొందించుకోవాలని జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని స్టోన్ హౌస్ పేటలోని ఆర్ఎస్ ఆర్ మున్సిపల్ హైస్కూల్లో జిల్లాస్థాయి దక్షిణ భారత విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను డిఇవో బాలాజీరావుతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక పరిశోధనలతోనే భారతదేశ అభివృద్ధి సాధ్యమని, అగ్రదేశాల సరసన భారత్ ముందంజ నిలిచేందుకు సైన్సు పరిశోధనలే కీలకంగా ఆమె చెప్పారు. నేడు మానవజాతి అనుభవిస్తున్న అత్యాధునిక సౌకర్యాలన్నీ విజ్ఞాన శాస్త్ర ఫలాలే అని ఆమె సైన్సు గొప్పతనాన్ని వివరించారు. విద్యార్థులందరూ భావి భారత శాస్త్రవేత్తలుగా రాణించేందుకు, వారి ప్రతిభాపాటవాలను వెలికి తీసేందుకు ఇలాంటి సైన్స్ ప్రదర్శనలు ఎంతో అవసరమన్న ఆమె, ప్రతిఒక్క విద్యార్థి కూడా ఈ విజ్ఞాన ప్రదర్శనలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రకృతిలోని విషయాలను పరిశీలించడం, ప్రయోగాలు చేయడం, ఫలితాలు రాబట్టడం వంటి సైన్సు సంబంధిత అంశాల పట్ల విద్యార్థులకు ఆసక్తి పెంచేలా ఉపాధ్యాయులు తమ వంతు కృషి చేయాలని సూచించారు. డిఇవో బాలాజీరావు మాట్లాడుతూ పరిశోధనల పట్ల విద్యార్థులు ఆసక్తి పెంచుకుని మంచి శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. జిల్లావ్యాప్తంగా 38 మండలాల నుంచి 114 ప్రదర్శనలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఏర్పాటు చేశారని, వీటిలో ఆరు ఉత్తమ ప్రదర్శనలను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని డిఇవో చెప్పారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటుచేసిన సైన్సు ప్రదర్శనలనుఅతిథులుతిలకించి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపీసి వెంకటసుబ్బయ్య,జిల్లా సైన్సు సెంటర్ ఇన్‌చార్జి కరుణాకర్ రెడ్డి, హెచ్ఎం మధుసూదన్, విక్రమ సింహపురి యూనివర్సిటీ అధ్యాపకులు సాయినాథ్, గోపీకృష్ణ, స్థానిక కార్పొరేటర్ కామాక్షి దేవి, ఎంఇవోలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫోటో స్టూడియో యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-ఉదయగిరి : స్థానిక పట్టణంలోని ఫోటో స్టూడియో యూనియన్ కొత్త కార్యవర్గాన్ని యూనియన్ సభ్యులు శుక్రవారం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు రెండోసారి యూనియన్ ప్రెసిడెంట్‌గా ఓంకారం వెంకటప్రసాద్ ఎన్నికయ్యారని యూనియన్ సభ్యులు సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా ప్రెసిడెంట్ వెంకటప్రసాద్ మాట్లాడుతూ కాలానికి అనుగుణంగా టెక్నాలజీని ఉపయోగించుకుని స్టూడియోల పనితీరును మెరుగుపరుస్తాం. పట్టణంలోని అన్ని స్టూడియోల్లో ఒకే ధరలను అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నాం అని చెప్పారు. యూనియన్ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు ఫోటో స్టూడియో నూతన కార్యవర్గం సభ్యులు ప్రెసిడెంట్ ఓంకారం వెంకటప్రసాద్,ప్రధాన కార్యదర్శిపి. నారాయణ రెడ్డి,ట్రెజరర్ పవన్ కుమార్,వైస్ ప్రెసిడెంట్ అశోక్,సభ్యులు పవన్, ఆర్.కె. రఫీ, జిలాని, రమేష్, నాగేంద్ర,గౌరవ అధ్యక్షులు నారాయణ, కృష్ణమూర్తి, మిక్సింగ్ రఫీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని తెలిపారు.

సుప్రసిద్ధ రచయిత, వీక్షణం సంపాదకులు ఎన్. వేణుగోపాల్ ను చంపుతాం

ఆర్ఎస్ఎస్ మతోన్మాద మూకలపై చర్యలు తీసుకోవాలి-మ్యాప్స్ ప్రెసిడెంట్, సిపిఐ నేత షేక్ హుస్సేన్ డిమాండ్.

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : హైదరాబాదులో జరుగుతున్న బుక్ ఫెస్టివల్‌లో ప్రవేశించి తమ భావజాలానికి భిన్నమైన భావజాలం ఉండకూడదని, సోషలిస్ట్ సాహిత్యం, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా, కులతత్వం, మతతత్వాలను వ్యతిరేకించే సాహిత్యాన్ని హిందుత్వ, ఇండియన్ వ్యతిరేక సాహిత్యమని గోబెల్స్ ప్రచారం చేస్తున్న సంఘ పరివార్ మూకల అరాచకాలని, అభ్యుదయవాదులు మేధావులు అందరూ స్పందించి వేణుగోపాల్ కు అండగా నిలబడాలని కందుకూరు సిపిఐ కార్యాలయంలో శనివారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మ్యాప్స్ ప్రెసిడెంట్, సిపిఐ నేత షేక్. హుస్సేన్ అన్నారు. ఈ సందర్భంగా కామ్రేడ్ హుస్సేన్ మాట్లా డుతూ.. వేణుగోపాలను చంపుతాం, అంతమొందిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్న ఆర్ఎస్ఎస్ మతోన్మాద మూ కలపై తెలంగాణ ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకొని, వేణుగోపాల్ కు ప్రభుత్వం రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.దేశం పేరుతో, మతం పేరుతో ఆదానీ అంబానీ లాంటి కార్పొరేటర్లతో కుమ్మక్కై దేశాన్ని ఒకవైపు అమ్మేస్తూ, మరోవైపు దీన్ని ప్రశ్నించిన వారిపై అసత్య ప్రచారం చేస్తున్న సంఘపరివార శక్తుల ప్రయత్నాలు ఎండగట్టాలన్నారు.గత పది సంవత్సరాలుగా కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న మత ఉన్మాద చర్యలను ఎండగడుతూ, ప్రజల పక్షాన మాట్లాడుతున్న, వేణుగోపాల్ పై ఉద్దేశపూర్వకారంగానే ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ లాంటి మతోన్మాద శక్తులు, దాడులు చేస్తున్నారని మండిపడ్డారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనుశాస్త్రాన్ని తగలబెట్టి, నేను హిందువుగా పుట్టిన హిందువుగా మరణించనని ప్రకటించి హిందుత్వం పేరుతో మనువాదులు దళితులను అంటరాని వాళ్ళుగా వెలివేసిన విషయాన్ని ఆయన ఎండగట్టిన విషయాన్ని, బిజెపి సంఘపరివార శక్తులుప్రజలకు తెలియదన్నట్లు, ప్రజల్ని రెచ్చగొడుతున్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు 10 ఏళ్లలో నెరవేర్చకుండా కులాలు, మతాలు రెచ్చగొట్టి, దేశ ప్రజలను వేధిస్తూ, దేశం గొప్పగా ఉన్నదని పడరాని పాట్లు పడుతున్నారు. నిరుద్యోగం, నిరక్షరాస్యత, ఆకలి కేకలు, దళితులపై, ఆదివాసులపై, మైనార్టీలపై మనువాదుల ముప్పేట దాడులు చేస్తూ ఉంటే ప్రజలు చూస్తూ బరిస్తారు అనుకుంటున్నారు. గత నాలుగు రోజులుగా సోషల్ మీడియా వేదికగా వేణుగోపాల్ ను పెట్రోల్ పోసి తగలబెట్టండి, చంపండి అని మతోన్మాద శక్తులు సామాజిక మాధ్యమా లలో వీడియోలు చేసి పోస్టులు పెడతా ఉంటే, కనీసం తెలంగాణ పోలీసులు స్పందించకపోవడం దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు. భిన్నాభిప్రాయాలు ప్రకటించినందుకు మన కళ్ళ ముందరే నరేంద్ర దబోల్కర్, గోవింద పన్సారే, ప్రొ.ఎం ఎం కల్బుర్గి, గౌరి లంకేశ్ వంటి వారి గొంతు నులిమేశారు.కాని హింస, హత్య ద్వారా ఆ వ్యక్తులు హతమవుతారే గాని ఆ భావాలు హతం కావు . అవి మళ్లీ మళ్లీ ప్రశ్నలుగా మొలకెత్తి సమాజం ముందు నిలిచి ఉంటాయి. వేణుగోపాల్ ను సంపుతాం, అంత మొందిస్తామని, ఆర్ఎస్ఎస్ మతోన్మాద శక్తులు బహిరంగంగా ప్రకటనలు ఇస్తుంటే తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ డిజిపి స్పందించకపోవడం దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో ప్రజా స్వామ్య బద్ధంగా పరిపాలిస్తానన్న రేవంత్ సర్కార్ తక్షణం స్పందించి ఆర్ఎస్ఎస్ మతోన్మాద మూకల నుండి వేణుగోపాల్ కు ప్రాణహాని ఉన్నందున, ఆయనకు రక్షణ కల్పించి మతోన్మాద మూకలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

ఆదర్శమహిళా ఉపాధ్యాయిని సావిత్రీబాయి పూలే - సిపిఐ నేత పి.మాలకొండయ్య

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రీబాయి పూలే అని సిపిఐ నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ పి.మాలకొండయ్య అన్నారు. కందు కూరు సిపిఐ కార్యాలయంలో శుక్రవారం సావిత్రీబాయి పూలే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ మాలకొండయ్య మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలే జీవితం మహిళా లోకానికి ఆదర్శ మన్నారు. ఆమె జన్మదినాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వం ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఆమె జన్మదినాన్ని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్వహించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఆమె ఎన్నో కష్ట,నష్టాలను భరించి రాత్రి బడులు నిర్వహించి నిరక్షరాస్యత నిర్మూలనకు కృషి చేశారని కొనియాడారు. ఆమెను ఆదర్శంగా తీసుకొని బాలికలు అభివృద్ధి బాటలో పయనించాలని వారు పిలుపునిచ్చారు. ఆమె చిత్రపటాలను ప్రతి పాఠశాలలో ఉంచాలని,మహిళలకు విద్య, ఉద్యోగ రంగాలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, సిపిఐ కార్యవర్గ సభ్యులు షేక్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర -కావలి: నెల్లూరు జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్‌కు ఎస్పీ బంగ్లాలో కావలి మాజీ శాసన సభ్యులు వంటేరు వేణుగోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

మహిళా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర-కొండాపురం : కొండాపురంలో తొలి మహిళా ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు మండల ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బి నాగేంద్రమ్మ అధ్యక్షత వహించి సావిత్రిబాయి పూలే ఘనత ఖండాంతర ఖ్యాతి అని కొని యాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంఈఓ లు కే రవికుమార్ . ఐ ఆనందరావు మాట్లాడుతూ బాలిక విద్యా అనగారిన వర్గాల మహిళల అభ్యున్నతి కోసం పూలే కృషి అమోఘమైందని వారు చూపిన బాటలో వారు ఇచ్చిన స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని సూచించారు ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్ కే ఖాదర్ భాషా మాట్లాడుతూ మహిళా విద్యా సాధికారతకు మహిళల అభ్యున్నతి కోసం పూలే దంపతులు ఎంతో పాటు పడ్డారని తెలియజేశారు. కార్యాలయ ప్రాంగణంలో గుర్తుగా ఒక మొక్క నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో హరికృష్ణ,వెంకట రమణయ్య, మాల్యాద్రి, పుల్లయ్య, ఏ శ్రీనివాసులు, బి మధు,మణి సుబ్బు,మాధవ,రాధిక, నరసయ్య, మనోహర్, హరి, రమేష్, తదితర నాయకులు ఉపాధ్యాయులు, కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

ఎట్టకేలకు పారిశుధ్య కార్యక్రమాలు..విశాలాంధ్ర ఎఫెక్ట్

విశాలాంధ్ర - ఉలవపాడు : భీమవరం పంచాయతీ పారిశుధ్య నిర్వహణపై వరుస కథనాలతో విశాలాంధ్రలో వచ్చిన కథనాలపై మండల అధికారులు స్పందించడంతో తప్పనిసరి పరిస్థితుల్లో పంచాయతీ కార్యదర్శి పంచాయతీలోని అక్కడక్కడ శుభ్రపరిచి ఆ ఫోటోలను అధికారులు చూపించి పంచాయతీని శుభ్రపరిచామనే భావన కలిగించే ప్రయత్నం చేశారు వచ్చిన పత్రిక కథనాలకు సమాధానం ఇచ్చారు కానీ వారు చేసిన పని వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదు సరి కదా ఉన్నతాధికారులు మోసం చేసినట్టు అయింది ముఖ్యంగా చెప్పాలంటే మండలంలోని ఆధార్ కేంద్రం భీమవరం సచివాలయం పరిధిలోనే ఉన్నది అక్కడికి రోజు మండల ప్రాంతాల నుంచి ప్రజలు వస్తూపోతూ ఉంటారు ఆ సచివాలయం చుట్టూ కర్ర కంప పెరిగిపోయి కొంచెం పొదుగుతే పాములు రాత్రికి మందు బాబులకు అడ్డాగా మారే తప్ప పంచాయతీ బాగుపడింది ఏమీ లేదు. ఇకనైనా అధికారులు వాళ్ళు ఇచ్చినటువంటి వివరణ పరిగణలో తీసుకోకుండా వారు పెట్టిన ఫోటోలు నమ్మకుండా స్వయంగా పరిశీలించి పంచాయతీ బాగుపరచాలని పలువురు కోరుకుంటున్నారు.

ఆర్ఎస్ఆర్‌లో ఘనంగా బాలికల దినోత్సవం

విశాలాంధ్రబిట్రగుంట: బోగోలుమండలంకడనూతలలోని రామిరెడ్డిసుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలోశుక్రవారం సావిత్రిబాయిపూలే జన్మదినాన్ని పురస్కరించుకొని "బాలికల దినోత్సవం" ఘనంగా నిర్వహించినట్లుఘనంగానిర్వహించినట్లు కళాశాలప్రిన్సిపల్ డాక్టర్ పివిఎన్ రెడ్డితెలిపారు. గైనకాలజిస్ట్ డాక్టర్ పి.స్రవంతి ముఖ్యఅతిథిగా పాల్గొ న్నారు. అలసత్వంచేయకూడదని తెలిపారు. పైకార్యక్రమంలో ఏవో ఆర్. వి. రమణారెడ్డి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీ, మహిళ అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్ ఎస్ ఎస్ వాలంటరీస్ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళులు

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : మహాత్మ జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా, ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించినట్లు, సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఉల్లిపాయల శంకరయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ బాలికల వసతి గృహంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని ఉద్దేశంతో ఆమె ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. విద్యతోనే మహిళలు అన్ని రంగాలలో రాణించగలరని, మహిళలు విద్యావంతురాలుగా తయారవ్వాలని ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. సమాజ సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేవారని గుర్తు చేశారు. యువతకు ఆమె ఆదర్శప్రాయురాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మహిళలకు చీరలను పంపిణీ చేసినట్లు తెలిపారు. మల్లికార్జున్ రావు, శ్రీనివాసరావు, జయరామరాజు, మురళి, వెంగబాబు, దయాకర్, బాబు రెడ్డి, సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

బిలకూటక్షేత్ర అభివృద్ధికిప్రణాళికలు-ఎంఎల్ఏ

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలం కొండ బిట్రగుంటలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీబిలకూటక్షేత్రప్రసన్నవెంకటేశ్వరస్వామి దేవస్థానాన్ని అభివృద్ధిచేసేందుకు ప్రణాళికలు సిద్ధంచేస్తున్నామని, త్వరలోనేఅవసరమైన పనులు ప్రారంభించడంజరుగుతుందని, కావలి శాసనసభ్యుడు కావ్యకృష్ణారెడ్డి శుక్రవారం కొండ బిట్రగుంటలో అన్నాడు. స్థానిక తెలుగుదేశంపార్టీ నాయ కులు, అధికారులతోకలిసి గిరి ప్రదక్షణచేస్తూ ఆలయ పరిసరాలు, నిర్మాణ దశలోఉన్న గాలిగోపురం, పుష్కరిణి, అన్నదానసత్రంపనులను పరిశీలిం చాడు. అనంతరం ఆలయ అభివృద్ధిప్రణాళికలపై అధికారులతోసమీక్ష నిర్వహించాడు. పైకార్యక్రమంలో ఆయనవెంట ఆలయముఖ్య కార్యనిర్వ హణఅధికారి అరవరాధాకృష్ణ,దేవస్థానంమాజీచేర్మన్ శ్రీరాం మాల్యాద్రి, బిట్రగుంటఎస్సైభోజ్యానాయక్, బోగోలుమండల తెలుగుదేశంపార్టీకన్వీనర్ మాలేపాటినాగేశ్వరరావు, చిలకపాటివెంకటేశ్వర్లు, రావి విజయకుమార్, పార్టీనాయకులు అధికారులుతదితరులుఉన్నారు.

ఘనంగా చదువుల తల్లి జయంతి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని నెల్లూరు జిల్లా సామాజిక సమరసత వేదిక మహిళా ప్రముఖ్ అన్నం భవానమ్మ పేర్కొన్నారు. శుక్రవారం చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194 వ జయంతిని పరిష్కరించుకుని బాలాజీ నగర్ కూడలిలో ఉన్న వారి విగ్రహాలకు పూలమాల అలంకరణ కార్యక్రమం నెల్లూరు జిల్లా సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా ప్రముఖ్ భవనమ్మ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళల కోసం, వారి అభివృద్ధి కోసం వారిని చదువులు వైపు నడిపించే దానికోసం ఆమె ఎంతో కృషి చేశారని ఆమె జీవిత చరిత్రను ఒక పాఠ్యాంశంగా చేర్చాలని తెలియజేశారు మహిళలు ఈ రోజుల్లో అన్ని రంగాలలో ముందున్నారంటే సావిత్రిబాయి పూలే గారి కృషి ఎంతో ఉందని ప్రతి మహిళా తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు అనేకమంది ఆమెని హేళన చేసిన అసభ్యకరంగా మాట్లాడిన ఎక్కడ తణుకు బెణుకు లేకుండా వారి భర్త యొక్క ఆదేశాలను తూచ తప్పక పాటిస్తూ ఒక చీర ఒంటిమీద ఒక చీర సంచిలో పెట్టుకుని మహిళల కోసం ఎంతో త్యాగం చేసినారని తెలియజేసినారు. పైకార్యక్రమంలోలక్ష్మీనారాయణ జిల్లా సంయోజఖ్ జయప్రకాష్ ప్రచార ప్రముఖ్ దాసరి రాజేంద్ర సహ కార్యదర్శి కృష్ణమూర్తి నగర ఉపాధ్యక్షులు సతీష్ నగర అధ్యక్షులు మన్నేపల్లి శివ, శీనమ్మ జిల్లా మహిళా సహ ప్రముఖ్ ఆదిలక్ష్మి, విజయమ్మ, రమణమ్మ, వాణమ్మ ,రజిని, జానకమ్మ, జ్యోతి, కార్యదర్శి కేశవులు పాల్గొన్నారు

బీసీవిద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో సావిత్రి బాయి జయంతి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: బీసీ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రి బాయు 194 వ జయంతి కార్యక్రమం స్థానిక నెల్లూరు నగరం పూలే బొమ్మ సెంటర్ నందు జరిగింది . ఈ సందర్భంగా బీసీ విద్యార్థి ,యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ యు.మురళి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ సావిత్రి బాయు పూలే 194వ జయంతి సదర్భంగా నేటి మహిళా మూర్తులకు ఆదర్శమని దానికి ఉదాహరణే నేడు దేశ అత్యున్నత పదవి భారత దేశ ప్రధమ పౌరురాలు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఒక్క మహిళా ఉందంటే అ రోజు సావిత్రి బాయు పూలే చేసిన పోరాట పటిమే అని అలాగే ఆమె బాల్యవివాహాలు అరికట్టారు ,భర్త చనిపోయాన తరువాత పూర్వ కాలంలో భార్యనికూడా వాళ్ళ చితిలో వేసి కాల్చేవారని అటు వంటి కార్యక్రమాలు చేయకూడదు అని సావిత్రి బాయు పూలే ఉద్యమం చేసి అవి అరికట్టారని అలాగే వితంతువులు కూడా ఒంటరిగా కాకుండా మరలా పెళ్లి చేసుకోవాలి అనేక ఉద్యమాలు చేసినారు అలాగే సమాజంలో అసమానతల మీద అలుపెరగని పోరాటాలు చేసి,మహిళా హక్కుల కోసం విశేష కృషి చేసి అలాగే ఆడపిల్లల చదువుకోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి అలాగే సమాజంలో రుగ్మతలను రూపుమాపడానికి విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమ కారిణి సావిత్రి బాయి పూలే అని అలాగే కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు సావిత్రి బాయు పూలే జయంతి రోజున టీచర్స్ డే నిర్వహించాలని అలాగే వారి జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని బీసీ విద్యార్థి సంఘం తరుపున డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమములో అల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ జిల్లా కో కన్వీనర్ లీలా మోహన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజయ్ గారు ,బీసీ నాయకులు చంద్రశేఖర్,పెద్ది రాజు యాదవ్,విజయ్ శివ, సుధీర్,చరణ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఇంటూరిని మర్యాదపూర్వకంగా కలిసిన ఐసిడిఎస్ సిబ్బంది

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును తెదేపా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కందుకూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం ఎమ్మెల్యే నాగేశ్వరరావు ప్రజలకు మంచి సేవలు అంది యాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వెంకటేశ్వరరావు, వెంకయ్య, మహేష్, పద్మజ, తదితరులు ఉన్నారు.

నానో యూరియా, డీఏపీలను వాడాలి

విశాలాంధ్ర-ముత్తుకూరు : రైతులు తమ పంట పొలాలకు దమ్ములో నానో డీఏపీ, యూరియాలను వాడాల్సిన అవసరం ఉందని ఇందుకూరుపేట వ్యవసాయ సహాయ సంచాలకులు రాజ్ కుమార్ తెలిపారు. మండలంలోని పొట్టెంపాడు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. రైతులు రబీలో నాటిన వరి పైరు పైన ఒక్కసారి అయినా నానో యూరియా, డీఏపీలను వాడాలను సూచించారు, తర్వాత దశలో తప్పనిసరిగా యూరియా డీఏపీలను నాటినాయి 20 నుంచి 40 రోజులు లోపల వాడుకోవచ్చని ఆయన తెలియజేశారు. యూరియాను రైతులు ఎక్కువగా వాడటం వల్ల అధిక ప్రమాణంలో కొనుగోలు చేస్తున్నారని వాడవలసిన యూరియా కంటే అధికంగా వాడడం జరుగుతుందని తెలిపారు. ఎక్కువగా యూరియా బస్తాలు కొనుగోలు చేసి వాటిని ఇళ్లలో దాచిపెట్టుకుంటున్నారని దీని వలన ఇతర రైతులకు యూరియా లేక కృత్రిమ కొరత ఏర్పడుతున్నదని ఆయన తెలియజేశారు. యూరియాను అధికంగా వాడటం వలన భూమి కాలుష్యం, వాతావరణ కాలుష్యం, భూమి నీటిలో కాలుష్యం ఏర్పడుతున్నదని, దీనివలన పంటలు తెగుళ్లు పురుగులు దావడమే కాకుండా వ్యవసాయ ఖర్చు కూడా తిరిగిపోతున్నదని అంతేకాకుండా చిన్న పిల్లలకు అనేక జబ్బులు వస్తున్నాయని, పెద్దవారికి క్యాన్సర్ వ్యాధులు వంటివి కూడా వస్తున్నాయని కాబట్టి రైతులు అధికంగా యూరియా ను వాడటం భూమి లోపల ఉన్న నీరు విషముగా మారుతున్నదని లీడర్ కి 45 మిల్లి గ్రామంలో విషముంటున్నదని ఆయన తెలిపారు. పెద్దవారికి క్యాన్సర్ వ్యాధులు వంటివి వస్తున్నాయని, కాబట్టి రైతులు అధికంగా యూనియన్ వాడటం వలన భూమి లోపల నీరు విషముగా మారుతున్నదని లీటర్ నీటికి 45 మిల్లి గ్రాముల విషముంటున్నదని ఆయన తెలిపారు ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో కర్ణాటక, తమిళనాడు, కేరళ రాజస్థాన్ వంటి రాష్ట్రాలలో లోపల నీటి ఆ నీటిలో ఏరియా అవశేషాలు ఎక్కువగా ఉన్నాయని ఆంధ్ర ప్రదేశ్ లో 23.8% యూరియా గ్రౌండ్ వాటర్ లో ఉన్నదని, తెలంగాణ రాష్ట్రంలో 27.48% యూరియా లో గ్రౌండ్ వాటర్ బోర్డు తెలియజేసిందని తెలిపారు. రైతులు యూరియా చౌకగా వస్తుందని అధికంగా వాడకూడదని ఆయన తెలిపారు. మండల వ్యవసాయ అధికారి జ్యోత్స్నారాణి మాట్లాడుతూ రబీలో వరిసాగు చేసే ప్రతి రైతు కూడా ఈ క్రాపింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలని లేకుంటే వారికి ప్రభుత్వ పథకాలు వర్తించవని బ్యాంకు నుండి రుణాలు 0 వడ్డీకి కూడా పొందలేరని ఆమె తెలిపారు. పంట పడిన తర్వాత కొనుగోలు కేంద్రాల ద్వారా ఈ క్రాపింగ్ చేసుకుంటేనే అమ్ముకోవచ్చని ఆమె తెలిపారు. రొయ్యల సాగు చేసే రైతులు వరి పైరు వేస్తే అటువంటి రైతులు పొలాలను వ్యవసాయం కింద మార్చుకోవాలని అప్పుడే ఈ క్రాపింగ్ చేయబడుతుందని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే

విశాలాంధ్ర -కావలి :విశ్వోదయ ఆధ్వర్యంలో సంఘసంస్కర్త, మహిళా వైతాళికురాలు సావిత్రిబాయి పూలే జయంతి ఇందిరా నగర్ మున్సిపల్ స్కూల్‌లో శుక్రవారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కావలి యం.పి.డి.ఒ.సి హెచ్ శ్రీదేవి ,డాక్టర్ రామ్ సెంటర్ డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి, పాఠ శాల ప్రధానోపాధ్యాయిని సుగుణమ్మ ,ఉపాధ్యాయులు చాముండేశ్వరి, కవిత, మరియమ్మ, అరుణ, సుమలత, అండనవాడీ టీచర్ కళావతి తది తరులు పాల్గొని సావిత్రిబాయి ఫూలేకు నివాళులు అర్పించారు. యం.పి.డి.ఒ.సి హెచ్ శ్రీదేవి మాట్లాడుతూ సావిత్రి బాయ్ ఫూలే సామాజిక న్యాయం కోసం పోరాడిన మానవతామూర్తి అని,భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యయురాలన్నారు.మాలకొండారెడ్డి మాట్లాడుతూ సావిత్రిబాయ్ ఫూలే సత్యశోధక్ సమాజ్ సంస్థను జ్యోతీరావు ఫూలేతో కలిసి నడిపారని,కులనిర్మూలనకు పాటుపడ్డారని, శూద్ర,దళిత, బహు జన, స్త్రీ విద్య కోసం పాటుపడిన మానవతామూర్తి అని,పూనాలో ప్లేగు వ్యాధి ప్రబలి నప్పుడు,ప్రజలకు వైద్య శిబిరాల ద్వారా సేవలందిస్తూ,ఆ క్రమంలోనే ఆమెకు కూడా ఆ వ్యాధి సోకి జీవితం చాలించ త్యాగమయి సావిత్రిబాయ్ ఫూలే అని కొనియాడారు.

వంటేరు వరదారెడ్డి-తాయమ్మ మున్సిపల్ పార్కుకు పూర్వ వైభోగం

విశాలాంధ్ర -కావలి :2005 లో సొంత నిధులతో కొన్ని లక్షలు వెచ్చించి తన తల్లిదండ్రులైన వంటేరు వరదారెడ్డి-తాయమ్మ పేరు మీద వెంగళరావు నగర్ లో అన్ని వసతులతో సుందరమైన పార్కును ఏర్పాటు చేసి కావలి మున్సిపాలిటీ వారికి అప్ప చెప్పటం జరిగింది. గత 15 సం..నుండి ఇప్పటి వరకు 5 దపాలు పార్కు అభివృద్ధికి కృషి చేశారు. పార్కు చుట్టూ ఉన్న ప్రహరీలకు పెయింట్స్, పిల్లలకు కావాల్సిన ఆట వస్తువుల పరికరాలను అందించారు.గత ప్రభుత్వంలో కావలి లో ఉన్న ప్రజాప్రతినిధులు కక్ష ధోరణితో పార్కుకు తాళాలు వేపించారు.అద్వాన స్థితిలో ఉన్న పార్కును నిన్న అనగా సాయంత్రం కావలి మున్సిపల్ కమి షనర్ శ్రావణ్ కుమార్, సిబ్బందితో పరిశీలించారు. పార్కును అన్ని సదు పాయాలతో పూర్వస్థితిలోకి తేవడానికి తన సొంత నిధులతో సహకరి స్తానని కావలి మాజీ శాసన సభ్యులు వంటేరు వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.

స్మశానవాటిక అభివృద్ధి కోసం విపిజి సుకుమార్ గుప్తా రూ. 4,11,116 విరాళం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :కందుకూరు పట్టణంలో ప్రముఖ వి పి జి జ్యువెలరీ షాప్ యజమాని వేముల సుకుమార్ గుప్తా తన మంచి హృదయాన్ని మరొకసారి చాటుకున్నారు. తన మంచి మనసుతో ఎన్నో మంచి కార్యక్రమాలకి లక్షలాది రూపాయలు విరాళంగా అందజేసే సుకుమార్ గుప్తా శుక్రవారం పోతురాజు మిట్ట దగ్గరలో ఉన్న హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కొరకు రూ. 4,11,116 విరాళం అందజేసి తన మంచి మనసుని మరొకసారి నిరూపించుకున్నారు.ఈ విషయంపై శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు దృష్టికి తీసుకొని వెళ్ళగా ప్రభుత్వం తరఫున స్మశాన వాటిక అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. భారీ విరాళాన్ని అందజేసిన విపీజీ సుకుమార్ గుప్తానుఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో సుకుమారు గుప్తా కుటుంబ సభ్యులు తిరుమలరావు, పార్థు, ఆర్యవైశ్య నాయకులు మురారి శెట్టి సుధీర్ కుమార్, గుర్రం అల్లూరయ్య, బొగ్గవరపు బాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి సావిత్రిబాయి పూలే..

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : అణగారిన వర్గాల ఆశాజ్యోతి భారత తొలి ఉపాధ్యాయిని చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. స్థానిక లాయర్ ఆఫీసులో ఘనంగా సావిత్రిబాయి పూలే 194వ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దమ్మచక్ర ఫౌండేషన్ అధ్యక్షులు ఉపాసక గాండ్ల హరిప్రసాద్, జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు ముప్పవరపు కిషోర్, ప్రముఖ బుద్ధిష్ట్ పోకూరి కోటయ్య, ఫైన్ ఫౌండేషన్ అధ్యక్షులు షేక్ రహీం, ఎ. ఎ. డి మాజీ అధ్యలుక్షు గేరా. చిరంజీవి, డాక్టర్ రాయ్, గోచిపాతల. కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

కోడిపందాల స్థావరాలపై పోలీసులు దాడులు

విశాలాంధ్ర -కావలి : కావలి రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి. రాజేశ్వర రావు ఉత్తర్వులు మేరకు కావలి రూరల్ ఎస్ ఐ తిరుమల రెడ్డి, సిబ్బందితో కలిసి శుక్రవారం 12.00 గంటల సమయంలో కావలి మండలం, బుడంగుంట కాలనీలో గల ఖాళీ ప్రదేశంలో 9 మంది కోడి పందాలు ఆడుతుండగా వారిని పట్టుకుని, వారి వద్ద నుండి 4 కోడి పుంజులను 6400 లు రూపాయలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినారు. ఎక్కడైనా గ్రామాలలో పేకాట, కోడిపందాలు ఆడుతున్నట్లు, గంజాయి అమ్ముతున్నట్లు సమాచారం ఉన్నచో వెంటనే తెలియపరచవలసినదిగా కోరుచున్నాను.

ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: కొండాయపాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాల లో ఘనంగా సావిత్రి భాయి పూలే 194 వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యం భాస్కర్ రావు విద్యార్థులతో కలిసి సావిత్రి భాయి పూలే చిత్ర పటానికి నివాళులు అర్పించిమాట్లాడుతూ చదువుల తల్లి, భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని,సంఘ సంస్కర్త క్రాంతి జ్యోతి సావిత్రి బాయి పూలే అని అన్నారు. ఆమెను అందరూ ఆదర్శం గా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమేశ్వర రావు విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు ఎస్సీ వర్గీకరణకై నెల్లూరుకు వస్తున్న ఏక సభ్య కమిషన్‌కి వినతి పత్రాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-రాపూరు:ఎస్సీ వర్గీకరణ నిమిత్తమై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభు త్వం నియమించిన ఏకసభ్య కమి షన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా 4వ తేదీ శనివారం నెల్లూరు పట్టణానికి విచ్చేస్తున్న సంద ర్భంగా, మాదిగ, మాదిగ ఉపకులాల మేధా వులు, విద్యావంతులు వర్గీకరణ సమస్యపై కమిషన్‌కు వినతి పత్రాలు సమర్పిం చాలని, ఎంఈఎఫ్ నాయకులు బొజ్జా మల్లేశ్వరరావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్గీకరణ కోరుకునే ఇతర కులా లు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు కూడా వర్గీకరణ సాధనకు కమిషన్ కు వినతి పత్రాల సమర్పించ వచ్చున ని ఆయన సూచించారు. అలాగే ప్రతి సచివాలయం నందు ప్రదర్శిం చిన ఎస్సీ జనాభా లిస్టులో మాదిగ కులాల వారు తమ కులం పేరు తప్పుగా ఉంటే సరి చేసుకోవాలని కోరారు. అలాగే మాదిగ మేధావు లు, విద్యావంతులు వారి వారి ప్రాంతాలలో, మాదిగ ప్రజలను చైతన్య పరచి సచివాలయానికి వెళ్లి తమ కులం పేరును సరి చేసు కోనే టట్లు ప్రోత్సహించాలని ఆయన కోరారు.

భూ సమస్యలకు పరిష్కారం కొరకు రెవిన్యూ సదస్సు : తహసీల్దార్ అబ్దుల్ అమీద్

విశాలాంధ్ర-వలేటివారిపాలెం :భూ సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర ప్రభుత్వం రెవిన్యూ సదస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని తహసీల్దార్ అబ్దుల్ అమీద్ అన్నారు.శుక్రవారం మండలంలోని బడేవారిపాలెం గ్రామంలో రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అన్ని గ్రామ పంచాయతీ లలో రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రజల ముంగిటకే అధికార యంత్రాంగాన్ని తీసుకొని వచ్చి రెవిన్యూ సమస్యలను పరిష్కరించే దిశగా రెవిన్యూ సదస్సులను ప్రవేశ పెట్టడం జరిగిందని దీనిని రైతులుఅందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో ఆర్ ఐ ప్రసాదు, మండలసర్వేయర్ గోపి రెడ్డి,విఆర్ ఓ,మనోజ్ రెడ్డి , ఎండోమెంట్ జూనియర్ అసిస్టెంట్ పావని రెడ్డి,రెవిన్యూ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

బ్రాందీ షాప్ పెట్టొద్దు .. మహిళల నిరసన

విశాలాంధ్ర-జలదంకి : జల దంకి మండలంలోని కోదండ రామపురం సమీపంలో బ్రాందీ షాప్ పెట్టొద్దంటూ ఆ గ్రామ మహిళలు రోడ్డెక్కిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే కోదండ రామాపురం సమీపంలో ఓ పొలంలో షెడ్ నిర్మిస్తున్నారు. ఆ భూమి యజమాని వద్దకు వెళ్లి ఇక్కడ బ్రాందీ షాపు పెడితే పిల్లలు పాఠశాలకు వెళ్లేందుకు రోడ్డుపై వెళ్తుంటారని, అలాగే పశువులు మేపుకునేవాళ్లు, గడ్డి కోసం మహిళలు ఇటు నుంచే వెళ్లాల్సి వస్తుందని బ్రాందీ షాప్ పెట్టడం వలన అనేక దుస్సంఘటనలు జరిగే అవకాశం ఉందని, ఇక్కడ బ్రాందీ షాప్ కోసం షెడ్డు వేసి ఇవ్వవద్దంటూ ఆ యజమానిని మహిళలు వేడుకున్నారు. ఈ క్రమంలో భూమి యజమానికి, మహిళలకు మధ్య వాదోపవాదాలు జరిగాయి. భూమి యజమాని తాను గేదెల కోసం షెడ్డు వేసుకుంటుంటే మహిళలు అడ్డుకున్నారంటూ జలదంకి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఈ విషయంపై మహిళలను జలదంకి పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చి, విచారించి పంపించినట్లు సమాచారం. మహిళలు మాత్రం మాకు ఇక్కడ బ్రాందీ షాప్ వద్దంటూ నిరసన వ్యక్తం చేయడమే కాక, సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకొని బ్రాందీ షాపు పెట్టకుండా చూడాలని వేడుకుంటున్నారు.

బిల్డర్స్ సమస్యలను పరిష్కారిస్తాం - నుడా చైర్మన్ కోటంరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :గత ప్రభుత్వంలో బిల్డర్స్ అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని.. వారి సమస్యలను పరిష్కరించేం దుకు కృషి చేస్తామని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి హామీ ఇచ్చారు.శుక్రవారం తన ఛాంబర్ లోబిల్డర్స్అసోసియేషన్నే తలు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఘనంగా సత్కరించారు.అనంతరం వారు ఎదుర్కొం టున్న పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు.నుడా ఆధ్వర్యంలో కొన్ని ఏరియాలలో రోడ్లు వెయ్యాలని వారు విజ్ఞప్తి చేశారు.వారీ విజ్ఞప్తులను విన్న కోటంరెడ్డి.. సమస్యలను గుర్తించి.. మంత్రి నారాయణ సహకారంతో పరిష్కార మార్గం చూపుతామని భరోసా ఇచ్చారు.భవిష్యత్తులో నుడా పరిధిలో కోట్ల రూపాయలతో

అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు కోటంరెడ్డి స్పష్టం చేశారు.నెల్లూరు క్రెడైబిల్డర్స్ అసోసియేషన్ రామూర్తి రెడ్డి, రామక్రిష్ణ,వంశీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ఉదయగిరి : మండల పరిధిలోని బిజ్జంపల్లి లో జ్యోతి రావు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు మండల అవాజ్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగానిర్వహించారు. మొదటిగా ఆమె చిత్రపటానికి చిత్రపటాన్ని పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా అవాజ్ కమిటీ సభ్యులు షేక్ నాయబ్ రసూల్ మాట్లా డుతూ దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయులుగా సావిత్రి బాయి పూలే మహిళా విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని పేర్కొ న్నారు. తల్లితండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలని కోరారు. లింగ బేధం లేకుండా విద్యతో ప్రతి ఒక్కరి భవిష్యత్తు తీర్చి దిద్దాలని జ్యోతిరావు సావిత్రిబాయి పూలే జీవితం ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అవాజ్ కమిటీ సభ్యులు నాయబ్ రసూల్ అన్వర్ ఫరీద్ భాషా బాలకృష్ణ ఫరీద్ బి నారాయణ ఇండ్ల పోలమ్మ ఎండ్ల వెంకటమ్మ కాకు వెంకటయ్య తదితరులు మహిళా మణులు పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలించిన జడ్పీ సీఈవో

విశాలాంధ్ర -మనుబోలు:మనుబోలు ఎంపిడిఓ కార్యాలయంకు శు క్రవారం జడ్పీ సీఈవో విద్యారమ విచ్చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ జలజాక్షితో పలు విషయాలను చర్చిం చారు. జడ్పీకు సంబంధించిన పలు వివరాలను అడిగి తెలుసుకు న్నారు. సిబ్బంది పనితీరు తదితర విషయాలపై ఆరా తీశారు. రాబోయే సంవత్సరంలో జడ్పీ నిధులు ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలో సూచనలు సలహాలు చేశారు. రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో నజీ మునిసా, సీనియర్ అసిస్టెంట్ నిరంజన్, తదితర సిబ్బంది ఉన్నారు.

సోమిరెడ్డి సహకారంతో గిరిజనులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-ముత్తుకూరు :సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి సహకారంతో మండలంలోని పైనాపురం పంచాయతీ గిరిజన కాలనీలో స్థానిక సర్పంచ్ కావలి విజయ్ కుమార్, స్థానిక టిడిపి నాయకులు శోభన్ ల ఆధ్వర్యంలో శుక్రవారం దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేసినట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గిరిజన కాలనీలో మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తమ వంతు సహకరణ అందిస్తున్నారని వారు తెలిపారు. గిరిజనుల అభివృద్ధికై పలు కార్యక్రమాలను కూడా ఆయన చేపడుతున్నట్లు వారు తెలిపారు. అందువల్లే గిరిజనుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

క్యాలెండరు ఆవిష్కరణ

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : గ్రామ వార్డ్ సచివాలయ హెల్త్ సెక్రెటరీస్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన సంవ త్సర క్యాలెండరును శుక్రవారం నెల్లూరు కార్పొరేషన్ మేయర్ స్రవంతి జయవర్ధన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అందరికి నూతన సంవత్సర శుభాకాం క్షలు తెలి పారు. డిఎంహెచ్ఓ కార్యాలయంలో డిఎంహెచ్ సుజాత ఆవిష్క రించారు. డిఎంహెచ్‌లో మాట్లాడుతూ సచివాలయం హెల్త్ సెక్రె టరీలకు రెండో శనివారం, పబ్లిక్ హాలిడేస్ శెలవు అని అటెండెన్స్లో ఉందన్నారు. అయితే ఆ రోజు ఇమ్యునైజేషన్ డే అని, డ్యూటీ చేసినా కూడా అటెండెన్స్లో శెలవు ఉంటుందన్నారు. దీనిపై రాష్ట్ర కార్యాలయానికి నివేదిక పంపుతున్నట్లు తెలిపారు. డిఎం హెచ్ఐకి వారు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ వార్డ్ సచి వాలయ హెల్త్ సెక్రెటరీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఈదూరి స్నేహలత, రాష్ట్ర ట్రెజరర్ సరిత, జిల్లా అధ్యక్షురాలు టి. హైమావతి, ప్రధాన కార్యదర్శి కళావతి, ఆర్గనైజింగ్ కార్యదర్శి సునీత, జిల్లా ఉపాధ్యక్షురాలు రత్నకుమారి, సంయుక్త కార్యదర్శి కోమలా దేవి, వర్కింగ్ ప్రెసి డెంట్ పద్మావతి, పార్వతి, కమిటీ సభ్యులు అరుణ తదితరులు పాల్గొన్నారు.

షిరిడి సాయిబాబాకు పల్లకి సేవ

విశాలాంధ్ర-మనుబోలు:మనుబోలు గ్రామంలోని శ్రీ షిరిడి సాయి బాబా మందిరంలో గురువారం రాత్రి స్వామివారికి ఘనంగా పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు స్వామివారి పల్లకిని తమభుజాలపై ఉంచుకొని సాయి నామస్మరణ చేస్తూ గ్రామంలోని పురవీధుల్లో ఊరేగించారు. సాయి భక్త భజన బృందం వారిచే భజనలు నిర్వహించారు. అర్చకులు శ్రీనివాసులు పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమాలకు ఉభయ దాతలుగా మనుబోలు గ్రామానికి చెందిన ముంగర రవీంద్రరెడ్డి లలితమ్మ దంపతులు వీరి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ పూజలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

రెవిన్యూ సదస్సుకు 7 అర్జీలు

విశాలాంధ్ర-ఉదయగిరి : మండల పరిధిలోని గండి పాలెంలో రెవెన్యూ సద స్సు శుక్రవారం జరి గింది. వివిధ సమస్యలతో రెవెన్యూ సదస్సులో గ్రామ స్తులు ఏడు అర్జీలు సమ ర్పించారని స్థానిక తాసి ల్దార్ ఎం సుభద్ర తెలిపారు ముఖ్యంగా పాస్ పుస్తకాల నమోదు కోసం ఎక్కువ అర్జీలు వచ్చాయని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలు పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ షేక్ జహీర్ ఆర్ ఐ సురేంద్ర విఆర్ఓ బిల్లిపాటి వెంకటేశ్వర్లు రైతులు, పాల్గొన్నారు.